అయింది. ఈ టైమ్‌లో ఏమీ దొరకవు. నువ్వు త్వరగా వస్తే నిన్ను డ్రాప్ చేసి నేను ఇంటికి వెళ్తాను'' అన్నాడు.

మహి మాటల్లో నిజం లేకపోలేదు. అందుకే తనతో పాటు బయల్దేరాను.

విశాలమైన రోడ్ మీద కారు వేగంగా వెళ్తున్నది. రాత్రి సమయం అవడంతో ట్రాఫిక్ ఎక్కువగా లేదు. మేమిద్దరం మాటల్లో పడ్డాం. ఇంతలో నా ఫోన్ రింగ్ అయిన శబ్దం.. తీసి చూస్తే అమ్మ.

'ఆఫీస్‌లో ఆలస్యం అవుతుందని అమ్మకు కాల్‌చేసి చెప్పాల్సింది. ఎంత టెన్షన్ పడుతున్నదో!?' అను కుంటూ ఫోన్ లిఫ్ట్ చేశాను.

''హలో కడలీ! ఇంకా ఇంటికి రాలేదేం. ఆలస్యం అయితే ఫోన్‌చేసి చెప్పొచ్చు కదా. గంట నుంచి ట్రై చేస్తు న్నాను. నీ ఫోన్ కలవడంలేదు. నేనూ, నాన్నా ఎంత కంగారు పడుతున్నామో తెలుసా!?''.

నాకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అన్నీ అమ్మే మాట్లాడేస్తున్నది.

''అమ్మా.. ముందు నువ్వు ప్రశాంతంగా ఉండు. వర్క్ టెన్షన్‌లో పడి నీకు కాల్ చెయ్యడం మర్చిపో యాను. ఆల్రెడీ స్టార్ట్ అయ్యాను. అరగంటలో వచ్చేస్తా!'' అంటూ ఫోన్ పెట్టేశాను.

అప్పుడు గమనించాను.. కార్ మా ఇంటివైపు కాకుండా వేరే దారిలో వెళ్లడం.

''మహీ! ఎటు తీసుకువెళుతున్నావ్. మా ఇంటి రూట్ నీకు తెలుసుకదా!?''..

అతను మౌనంగా నావైపు చూశాడు. ఆ చూపులు నాలో ఏమూలో భయాన్ని కలిగించాయి. అతని చూపులు ఎప్పటిలా లేవు. వాటిలో ఏదో అసహజత్వం కనిపించింది.

''అడుగుతుంటే సమాధానం చెప్పవేంటి? ముందు కార్ ఆపు..'' అంటున్నా వినిపించుకోనట్టుగా, కార్ వేగం మరింత పెంచాడు. నాలో అలజడి మొదలైంది. ఏం చెయ్యాలో అర్థం కావడంలేదు. లాక్ చేసి ఉన్నా యని తెలిసినా.. డోర్‌ను కాళ్లతో గట్టిగా బాదుతూ, మధ్యమధ్యలో మహీని కార్ ఆపమని కొడుతున్నాను. నా చర్యల్ని లెక్కచెయ్యడం లేదు అతను.

నిర్మానుష్య ప్రాంతంలో కార్ ఆగడం, డోర్స్ అన్ లాక్ అవడంతో.. ఇదే అదునుగా భావించి కార్లోంచి దిగి పారిపో వడానికి ప్రయత్నిం చాను. కానీ, అప్పటికే నాలుగు బలమైన చేతులు నన్ను బలవం తంగా పట్టుకొని, వెనుక సీట్లోకి తోసి డోర్ వేశాయి. నాకు ఇరువైపులా ఉన్న అప రిచితులు.. నన్ను తాక రాని చోట తాకుతు న్నారు.

ఏం జరగబోతు న్నదో నాకు అర్థమవ సాగింది. శక్తినంతా కూడదీ సుకుని వాళ్లను ప్రతిఘటిస్తు న్నాను. వాళ్లు నా రెండు చెంపల్నీ బలంగా కొడుతున్నా.. నేను లెక్క చేయకుండా వాళ్లతో పోరాడుతు న్నాను. ఇంతలో బలంగా నా తలపై దెబ్బ పడటంతో.. నా ప్రాణం పోయినట్టు అనిపిం చింది. మూసుకుపోతున్న కనురె ప్పల్ని బలవంతంగా తెరిచి.. నన్ను కొట్టిందెవరో చూశాను. చేతిలో ఇనుపరాడ్‌తో.. ఇన్నేళ్లు నాతో స్నేహంగా మెలిగిన మహి.

నా కళ్లు మూతలు పడినా.. అక్కడ ఏం జరుగుతున్నదో నా మనసుకు అర్థమవుతూనే ఉన్నది. నా దుస్తులు నా నుంచి దూర మైనా.. ఆ ముగ్గురు నా దేహాన్ని చిత్రహింసలు పెడుతున్నా.. ఏమీ చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాను. ఏదో బలమైన వస్తువు నాలోకి చొప్పించారు. అది పొత్తికడుపులోంచి వెళ్లి నా పేగుల్ని ఛిద్రం చేస్తున్న ట్టుంది. ఆ నరకయాతన ఎంతసేపు అనుభవించానో నాకే తెలియదు. ఆ క్షణం నా ప్రాణం పోతే బాగుండని ఎంతగా అనుకున్నానో! నేను క్రమక్రమంగా బాహ్య స్పృహను కోల్పోయాను.




'నమస్తే తెలంగాణ, ముల్కనూరు ప్రజాగ్రంథాలయం' సంయుక్తంగా నిర్వహించిన 'కథల పోటీ-2022'లో రూ.2 వేల బహుమతి పొందిన కథ.

* * *

కళ్లలోంచి జారిన కన్నీళ్లకు నా చెంపలు చురచురలా డటంతో ఈ లోకంలోకి వచ్చాను. నా ఎదురుగా అమ్మా నాన్న. ఇద్దరూ నిలువెత్తు శోకమూర్తుల్లా ఉన్నారు. వాళ్లను చూడగానే గట్టుతెగిన గోదారిన య్యను. అలా ఎంతసేపు ఉన్నామో తెలీదు. నర్స్ వచ్చి.. పేషెంట్ దగ్గర ఎక్కువసేపు ఉండకూడదంటూ వాళ్లను బయటికి పంపించింది.

నన్ను ఐసీయూ నుంచి రూమ్‌కు మార్చారు. పోలీ సులు వచ్చారు.. ఎంక్వయిరీ కోసం. వాళ్లు ముందుగా నాకు ధైర్యం చెప్పి, తర్వాత ప్రశ్నలు అడగడం మొదలు పెట్టారు. నేను మౌనంగా అమ్మవైపు చూశాను. నా చూపుల్ని అర్థం చేసుకున్నట్టు బయటికి వెళ్లిపోయింది అమ్మ. ఆరోజు జరిగిందంతా పోలీసులతో చెబుతూనే.. మరోసారి దుఃఖ నదిని అయ్యాను.

సంఘటన జరిగిన మరుసటి రోజు మార్నింగ్ వాక్ కోసం వచ్చినవారు.. రోడ్డు పక్కన నగ్నంగా, ప్రాణా పాయ స్థితిలో పడి ఉన్న నన్ను చూసి పోలీసులకు ఫోన్ చేశారట. పోలీసులు వచ్చి హాస్పిటల్‌లో చేర్పించి.. అప్పటికే అరగంటలో ఇంటికి వస్తానని చెప్పిన నేను ఎంతకీ రాకపోవడంతో అమ్మానాన్న స్టేషన్‌లో కంప్ల యింట్ ఇచ్చారట. దాంతో పోలీసులు అమ్మానాన్నను పిలిపించారని తెలిసినప్పుడు నా హృదయం విలవిల్లా డింది. వాళ్ల అవసరం తీరాక.. నన్నొక అనవసరమైన వస్తువులా వీధిలో విసిరేశారని తెలియగానే అవమా నంతో రగిలిపోయాను.

దాదాపు నెలరోజుల తరువాత నన్ను డిశ్చార్జ్ చేశారు. అమ్మ నన్ను నా రూమ్‌లో రెస్ట్ తీసుకోమని చెప్పి, జ్యూస్ తీసుకురావడానికి వెళ్లింది. మెల్లగా లేచి డ్రెస్సింగ్ టేబుల్ దగ్గరికి వెళ్లాను. మొహం పైనా, మెడ మీద ఉన్న పంటిగాట్లు, గోళ్ల గీతలు మానిపోయినా.. వాటి తాలూకూ మచ్చలు నన్ను వెక్కిరిస్తున్నట్టు న్నాయి.

గట్టిగా అరిచేశాను. అది కోపమో, బాధో నాకే తెలి యదు. నా అరుపుతో అమ్మ వంటింట్లోంచి పరిగెత్తు కొచ్చి.. నన్ను దగ్గరికి తీసుకుంది. అమ్మ గుండెల్లో తల దాచుకొని ఏడ్చేశాను.

''కడలీ.. నా తల్లివి కదూ! ఏడవకమ్మా. ఆ దుర్మార్గు లకు సరైన శిక్ష పడుతుంది'' అన్నది అమ్మ.

''ఎంత పెద్ద పనిష్మెంట్ అయినా.. నేను పడిన బాధకు సమానం అవుతుందా అమ్మా!'' అంటున్న నన్ను మరింత గట్టిగా తన గుండెల్లో పొదువుకుంది.

నా ప్రశ్నకు అమ్మ దగ్గర కూడా సమాధానం లేన ట్టుంది.

నా శరీరంలోకి ఇనుపరాడ్ వెళ్లడంతో మార్మావయ వంతోపాటు కడుపులోని పేగులూ దెబ్బతిన్నాయి. సర్జరీ లతో శరీరం తూట్లు పడింది. వాష్‌రూమ్‌కు వెళ్లా లంటే.. నరకం కనిపిస్తున్నది.

ఏదో ఒకరోజు ఈ గాయాలన్నీ మానిపోవచ్చు. మరి కొన్నాళ్లకు వాటిగుర్తులూ చెరిగిపోవచ్చు. మరి.. నా మనసుకు తగిలిన గాయం మాటేమిటి? అది మానడా నికి ఈ జీవితకాలం సరిపోదేమో. ఆలోచనలతో నిద్ర